# విద్యార్థులకు రహదారి భద్రత మరియు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం




జమ్మలమడుగు టౌన్ (పల్లెవాణి న్యూస్) : జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ సెక్యూరిటీ మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత మరియు సైబర్ సెక్యూరిటీ మీద విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే రహదారి మీద ప్రయాణిస్తున్న సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు, సైబర్ సెక్యూరిటీ మీద అవగాహన కలిగి మన చుట్టూ ఉన్న సమాజాన్ని సైతం అప్రమత్తం చేయవలసిన బాధ్యత యువత మీద ఎంతైనా ఉందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సి సంజీవరెడ్డి, ట్రాఫిక్ కానిస్టేబుల్స్ మరియు ఫిజికల్ డైరెక్టర్ ఎస్ షఫీ మరియ మరియు ఇతర అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.